విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

6న ఏపీ రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-ఒంగోలు: ఏపీ రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈనెల 6న స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీ శ్రీనివాసులు, వడ్డే హనుమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని చదును చేయడంపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ఎదురుగా గల ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు చదును చేసి ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొంతమంది సోమవారం తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. బాదాపురం రెవెన్యూ ఇలాఖాలోని సర్వే నంబర్ 216లో సుమారు 4 ఎకరాల భూమిలో జరుగుతున్న పనులను ఆపుచేసి విచారణ చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలించి విచారణ చేపడతామన్నారు. కర్నాటి ఆంజనేయరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కాలూరి రమణయ్య, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వీరాంజనేయస్వామి తిరునాళ్ల

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి తిరునాళ్ళ సోమ వారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ప్రసాదం పంచి పెట్టారు. దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాలిరెడ్డి తెలిపారు.

గ్రామ దేవతలను దర్శించుకున్న కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం: మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలోని శ్రీ అంకాలమ్మ, శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ల పొంగళ్ల కార్యక్రమంలో భాగంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కదిరి బాబురావుని అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కేబీఆర్ వ్యవసాయ కళాశాల చైర్మన్ కదిరి ప్రకాశరావు, సెక్రటరీ కదిరి పార్థసారథి, కదిరి భువనేష్, కదిరి రాజేష్, వరికుంటపాడు మాజీ యంపిపి సుంకరి వెంకటాద్రి ,సుంకరి ఆదిత్య, కెవిఎస్ఎల్ కళాశాల అభివృద్ధి కమిటి చైర్మన్ ఇరగని చలపతిరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు మునగల వెంకట నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, కొట్టే శ్రీనివాసులు ,దుగ్గని రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో సోమవారం దోర్నాల ఎస్సై శ్రీనివాసరావు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరియైన వాహన పత్రాలులేని వాహనదారులకు అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ద్విచక్ర వాహనదారులకు సి బుక్, పొల్యూషన్ సర్టిఫికెట్ విధిగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపరాదని, ఆ విధంగా ద్విచక్ర వాహనాలు నడిపినట్లు అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

చింతలచెరువుకు ఆదిరెడ్డి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కనిగిరి: వైసీపీ ఆవిర్భావం నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తోడుగా పార్టీ ఉన్నతికి కనిగిరి డివిజన్లో ఎన్నో కార్యక్రమాలు చేశానని వైసీపీ సీనియర్ నాయకులు రాజాల ఆదిరెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. తాను పదేళ్లుగా అనారోగ్యానికి గురైనప్పుడు కనిగిరి నియోజకవర్గంలో లోకల్ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ కనిగిరిలో ఉన్న ఏ పెద్ద నాయకుడు తన అనారోగ్యం గురించి పట్టించుకోలేదని.. హై కమాండ్ దృష్టికి అసలే తీసుకొని వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి సీఎం జగన్‌ని కలిసి తన అనారోగ్యం విషయాన్నీ తెలియజేసిన చింతలచెరువుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, తమ్మినేని ఫణింద్ర రెడ్డి, గువ్వల వెంకటరావు, దుర్గం పండు, షేక్ రబ్బాని పాల్గొన్నారు.

రోడ్ల ఏర్పాటుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: 'ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన' కింద ఏపీలో మూడేళ్లల్లో గ్రామ, గిరిజన ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి ఆమోదించిన, మంజూరు చేసిన, నిర్మించిన రోడ్లు, కేటాయించిన, విడుదల చేసిన, వినియోగించిన నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి అడిగిన ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయక మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోషి సమాధానమిస్తూ రాష్ట్రంలో ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద 2019-20లో 27,652 కి.మీ. ఆమోదించగా 27,304 కి.మీ. నిర్మాణం జరిగిందని, 2020-21లో 44,018 కి.మీ. ఆమోదించగా 36,685కి.మీ. నిర్మాణం జరిగిందని, 2021-22 లో 28,110 కి.మీ. ఆమోదించగా 41,974 కి.మీ. నిర్మాణం జరిగిందని 2019-20లో రూ. 476.27 కోట్లు కేంద్ర వాటా కాగా - రాష్ట్ర వాటాతో కలిపి రూ.338.84 ఖర్చుయిందని, 2020-21లో రూ. 53.20 కోట్లు కేంద్ర వాటా కాగా-రాష్ట్ర వాటాతో కలిపి రూ.396.75 ఖర్చుయినదని, 2021-22లో రూ. 50 కోట్లు కేంద్ర వాటా కాగా-రాష్ట్ర వాటాతో కలిపి రూ.508.86 ఖర్చుయినదని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రాల ప్రతిపాదనల , చేతిలో వున్న పనులు-నిర్మాణ సామర్థ్యత మరియు రాష్ట్రం వద్ద ఖర్చు చేయని మొత్తాలపై ఆధారంగా నిధులు విడుదల చేయబడునని మరియు రాష్ట్రాల కోరికపై ఈ పథకం మూడవ దశ అమలు కాలాన్ని మార్చి, 2025 వరకు పొడిగించబడిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

జగనన్న కాలనీలకు రూ.5లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: జగనన్న కాలనీలకు రూ.5లక్షల రూపాయలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. సోమవారం హనుమంతునిపాడు మండల పరిధిలోని ముప్పాల్లపాడు సచివాలయం నందు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం కార్యదర్శి బాలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 32 లక్షల మందికి జగనన్న కాలనీలు ఇచ్చిందన్నారు. కాలనీలో నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 వేలు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాలనీలు ప్రారంభించడానికి వెనక ముందు ఆలోచిస్తున్నారని అన్నారు. కావున కాలనీలు నిర్మించుకో లేకపోతే పట్టాలు రద్దు చేస్తామని ప్రభుత్వం ఒకవైపు బెదిరింపులకు గురి చేస్తుందన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలకు రూ.1.80 వేలు ఏమాత్రం సరిపోవు కాబట్టి ప్రభుత్వం లెక్కల ప్రకారం యూనిట్ ధర 1.50 లక్షలు నిర్మాణానికి ఖర్చవుతుంది కాబట్టి నాలుగు యూనిట్లకు రూ.6 లక్షల అయితేనే జగనన్న కాలనీలు నిర్మాణం చేపట్టడానికి వీలు పడుతుందన్నారు. ప్రతి ఒక్క కాలనీ లబ్ధిదారులకు రూ.5 లక్షలతో పాటు పాటు ఉచితంగా ఇసుము, ఇసుక, ఇటుక ఇవ్వాలని, అదే విధంగా గత ప్రభుత్వం నిర్మించిన కాలనీలు 90 శాతం పనులు పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు ఈ రోజుటికి టిడ్కో గృహాలను ఇవ్వలేదు వీటిపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమస్యల మీద గ్రామ వార్డు సచివాలయంలో అగ్రికల్చర్ శారదకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాచూటి రామయ్య, గూడూరి జక్రయ్య,గూడూరి వెంకటయ్య, గంగవరపు కొండయ్య,గోపాల్ రాచూటి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం: ఈదా

విశాలాంధ్ర-ఒంగోలు: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకరరెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఈదా ఆధ్వర్యంలో విలేకరుల సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ఉన్మాద మనస్తత్వం కలిగిన ఒక ప్రభుత్వాన్ని మనం ఎదుర్కొంటున్నామని చెప్పారు. మన దేశ అప్పులు లక్షల కోట్లు పెరుగుతుంటే అదానీ ఆస్తులు మాత్రం భారీగా పెరుగుతున్నాయని అన్నారు. అదానీని ప్రశ్నిస్తే దేశద్రోహం కింద పరిగణిస్తున్నారని, ఒక పెద్ద అవినీతిపరుడిని ప్రశ్నిస్తే దేశ ద్రోహం అవుతుందా అని అడిగారు. దేశంలో వారు చేస్తున్న అవినీతిని ప్రశ్నించడానికి సిద్ధమైన రాహుల్‌ని వేధింపులకు గురిచేయడం శోచనీయమన్నారు. కేంద్రంలో ఫాసిస్ట్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అరాచకాలను ఏపీ మినహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, పీసీసీ సభ్యులు ఎస్‌కె రసూల్, కొప్పోలు సుబ్బారావు, ఉంగరాల శ్రీను, జాకోబు, రాజు, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కందుల ప్రజాచైతన్య యాత్ర

విశాలాంధ్ర-తర్లుపాడు: పశ్చిమ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర సోమవారానికి 9వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమం తాడివారిపల్లి, పత్తేపురంమీదుగా సోమవారం రాత్రికినాగేళ్ల ముడుపుకు చేరింది. రాష్ట్రంలో వైసీపీకి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చరమగీతం పాడినందుకు ప్రజల సిద్ధమయ్యారని కందుల అన్నారు. జిల్లాలో ఎలుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజలకు జీవనాడైనా శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు అన్న. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశాన్ని గెలిపించినట్లయితే వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తానన్నారు. అంతేకాక మార్కాపురాన్ని జిల్లాగా చేసి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మల్ల తప్పు జరగకుండా రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా తెలుగుదేశం ప్రభుత్వానికి పూర్వం తెచ్చినందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. టీడీపీ మండల కన్వీనర్ చిన్నపరెడ్డి, యూనిట్ క్లస్టర్ కుందురు కాశిరెడ్డి, మండల మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య. మాజీ ఎంపీటీసీలు, పి గోపీనాథ్ చౌదరి, సాదం వీరయ్య, రోడ్డ గురవయ్య, టి చలమా రెడ్డి, కే చిట్టిబాబు, దూదేకుల బుడ్డయ్య, శాంతయ్య, వీరస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: చిరు ధాన్యాల వినియోగం ద్వారా పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. సంపూర్ణ పోషణ ఇంటింటా వెలుగు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 20వ తేదీ నుంచి ఈ నెల 3వ తేదీ వరకు చేపట్టిన పౌష్టికాహార పక్షోత్సవం ముగింపు సందర్భంగా మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ మరియు డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు, ఇతర పోషక పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూశారు. ఆయన వెంట ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్, సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ ఉషారాణి, ఇతర అధికారులు ఉన్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. ఈ విధంగా కొత్తపట్నంలో సాగు చేసిన పంటలు ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయశాలను సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ప్రారంభించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పదో తరగతి పరీక్షల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ పరీక్షలు జరుగుతున్న ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురానివ్వకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల విషయంలో సందేహం ఉంటే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్‌ని ప్రామాణికంగా తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను కూడా వినియోగించుకోవచ్చని చెప్పారుప. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఈఓ పి రమేష్, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు ఉన్నారు.

భూ యజమానులకు శాశ్వత భూహక్కు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: జగనన్న శాశ్విత భూహక్కు భూ రక్ష ద్వారా భూ యజమానులకు పూర్తి భూమి హక్కులను కల్పించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి తెలిపారు. పోతవరంలో సోమవారం జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం పై అవగాహన గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించి జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం అమలు చేస్తున్నారని, ఎన్నో ఏళ్లగా పరిష్కారం కానీ భూ సమస్యలు ఈ పథకం ద్వారా పరిష్కారంతోపాటు భూమి కొలతలు హద్దులను సర్వే సిబ్బంది భూ యజమానుల సమక్షంలో సర్వే నిర్వహించి డిజిటల్ పాస్ పుస్తకాలను అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు వారి భూమి వివరాలను డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించి పూర్తి హక్కులను కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి సర్పంచ్ శీలం రేణుక రైతు విభాగం నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పారాల చెన్నకేశవులు, మార్క్ ఫెడ్ మేనేజర్ హరికృష్ణ వ్యవసాయ శాఖ జెడిఏ శ్రీనివాసరావు, సర్వే ఏడి గౌస్ బాషా, ఏపీ ఎమ్ఐపి రవీంద్రబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, తహసిల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి, ఏవో వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు 'స్పందన' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మల్లిక గార్గ్ నిర్వహించారు. జిల్లా నలుమూలల వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమగ్రముగా అడిగి తెలుసుకొని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై వెంటనే దర్యాప్తు చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి.తన ఫోన్ పే ద్వారా రూ.722 తో రెండు సార్లు రీఛార్జ్ చేసినా అవ్వకపోవడంతో ఫోన్ పే కస్టమర్ కేర్ కు కాల్ చేయగా వారు వాట్సాప్ లో ఒక మెసేజ్ ను పంపారని, అది ఓపెన్ అవ్వకపోవడంతో తన ఫోన్ నెంబరు తీసుకొని దానికి మెసేజ్ లు వస్తాయి వాటిని వాళ్ళు ఇచ్చిన ఫోన్ నెంబర్లకు పంపించమనగా పంపడంతో తన అకౌంట్ నుండి విడతలవారీగా లక్ష రూపాయలు కట్ అయినట్లుగా మెసేజ్ వచ్చిందని, తమ అకౌంట్ హ్యాక్ అయిందని, ఎన్జీ పాడు మండలానికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఫిర్యాదు.తనకు ఫారెస్ట్ మరియు విద్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ జిల్లాకు చెందిన కృష్ణయ్య మరియు మరొక వ్యక్తి నమ్మబలికించి తన వద్ద నుండి 4,96,500/- లక్షల రూపాయలు వారి యొక్క అకౌంట్ కు విడతలవారిగా ట్రాన్సఫర్ చేయించుకున్నారని, తర్వాత ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే ఇవ్వటం లేదని కనిగిరి మండలానికి చెందిన యం.కిషోర్ కుమార్ ఫిర్యాదు.

'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-ఒంగోలు: పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సోమవారం ఒంగోలులోని క్విజ్ హై స్కూల్, పేర్నమిట్ట మరియు సెయింట్ జేవియర్ జూనియర్ కాలేజీ ల వద్ద ఉన్న పరీక్షా కేంద్రములను సందర్శించి, అక్కడ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియచేసినారు.పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్లు తో మాట్లాడి వారికి పలు సూచనలు తెలియచేసారు. జిల్లాలో 16 ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం తిరుగుతూ ఉంటాయని, ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి తగిన ఎస్కార్ట్ ను నియమించామని, కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామని, విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా, చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు పాల్పడినా వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేసారు.

దళితులకు దేవరంపాడు భూమి ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-ఒంగోలు: హత్యలు, దాడుల నేపథ్యంలో సర్వే నెంబర్ 522/ఏలో మంజూరైన 290 ఎకరాల భూమిని సొంతం చేసుకోవడానికి 54 సంవత్సరాలుగా భీమవరం దళితులు పడ్డ కష్టానికి, పడుతున్న వేదనకు, శ్రమలకు గుర్తుగా బాధితులందరికీ దేవరంపాడులో భూమి ఇవ్వాల్సిందేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ప్రకటించారు. సోమవారం బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం భీమవరం గ్రామ మాలపల్లిలో ఒంగోలు తహసిల్దార్ మురళి బాధిత దళిత కుటుంబాలతో సమావేశమయ్యారు. దేవరంపాడులో భూమి ఇవ్వలేమని, అక్కడ భూమంతా ఆక్రమణలకు గురైందని, ఆ భూముల్లో రొయ్యల చెరువులు, ఉప్పుకొటార్లు, వరి మాగాణులు ఉన్నాయన్నారు. వీటిని తొలగించడం సాధ్యం కాదని, సమస్య పరిష్కారం కోసం పాదర్తి గ్రామంలోని 81-ఏ సర్వే నంబర్లోని భూమిని ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఇస్తుందని తహసిల్దార్ మురళి బాధితులకు తెలిపారు. బాధితుల ప్రతినిధిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, బాధిత దళితులకు దేవరంపాడు భూమిని ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. పోరంబోకు భూమిలో పేదవాడు గుడిశ వేస్తే, రోడ్డు మార్జిన్లో తోపుడు బండి పెట్టుకుంటే గంటల్లో ఆక్రమణలను తొలగించే రెవెన్యూ అధికారులకి, ధనవంతులు ఆక్రమణలను తొలగించడానికి మనసు గాని, చేతులు గాని రావడం లేదన్నారు. బాధిత రైతులు భూమి స్వాధీనం చేసుకోలేకపోతే, అధికారులు బాధిత రైతులకు భూమిని అప్పగించకపోతే అది ప్రజాస్వామ్యానికి అవమానం అని నాగేంద్ర చెప్పడంతో కలెక్టర్ దినేష్ కుమార్ అప్పటికప్పుడు దేవవరంపాడు భూమి మీదకు సర్వే బృందాలను పంపించారు. భూమిని స్వాధీనం చేస్తారని భావించిన తరుణంలో, స్థానిక ప్రజా ప్రతినిధులు అడ్డుపడి భీమవరం బాధితులకు భూమి ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టులో కంటెంప్ట్ పిటిషన్ వేయడంతో, వేరొక చోట భూమి ఇస్తామని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. భీమవరం దళితులు దేవరంపాడు భూమిని వదులుకుంటే 54 ఏళ్ల ఉద్యమానికి, దళితుల ఆత్మగౌరవానికి అర్థమే లేదన్నారు.

దేవరంపాడు సర్వేనెంబర్ 522/ఏలో ఎట్టి పరిస్థితుల్లో ప్రతి బాధితుడికి ఒక ఎకరా చొప్పున భూమి ఇవ్వాల్సిందేనని, మిగిలిన ఎకరా ప్రభుత్వం ప్రతిపాదించిన పాదర్తి సర్వే నెంబర్ 81-ఏలో ఇవ్వాలనేది బాధితులు తరుపున అభిప్రాయమని నాగేంద్ర ప్రకటించారు. దేవరంపాడు 522/ఏలో భూమి ఇవ్వకుండా, మొత్తం భూమి వేరే ఎక్కడైనా ఇచ్చినా తీసుకునేది లేదన్నారు. తమ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియపరచాలని నాగేంద్ర తహసిల్దార్ మురళిని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, భీమవరం బాధితుల కమిటీ నాయకులు రేవెళ్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్‌కు ఆర్థికసాయం

విశాలాంధ్ర-చీమకుర్తి: రోడ్డు ప్రమాదానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జర్నలిస్టుకు సంతనూతలపాడు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆర్థిక సాయం అందించింది. చీమకుర్తి మండల సూర్య దినపత్రిక విలేకరి ఎంవీ రమణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. సోమవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, రమణను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టంలో ఉన్న సాటి విలేకరి ఇబ్బందులను గమనించి సంతనూతలపాడు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని సుబ్బారావు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దాసరి కనకయ్య, సంతనూతలపాడు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి శ్రీహరి, ఉపాధ్యక్షులు బొడ్డపాటి వాసు, ప్రధాన కార్యదర్శి బెజవాడ హరి, కార్యదర్శి దొంతు సుధాకర్, కోశాధికారి పల్లపాటి చంద్ర, సభ్యులు దావులూరి అనిల్, ఉన్నం మురళి, చల్ల మహేంద్ర, వల్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: ఆర్మ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎస్‌కే నజీర్ బాషా భార్య హబీబున్నీసా బేగంకు ఇన్సిడెంటల్ చార్జెస్ కింద రూ.25,000 చెక్కును జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాల్లిక గార్గ్ అందజేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంతో మరణించడం చాలా బాధాకరమని, అలాగే కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ బాధను వర్ణించడం సాధ్యం కాదని, మరణించిన పోలీస్ సిబ్బంది పోలీస్ శాఖలో లేనప్పటికీ వారి కుటుంబ సభ్యులైన మీరంతా పోలీస్ శాఖలో అంతర్భాగమేనని ఏ సహాయం కావాలన్నా అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసు శాఖ వారికి అన్ని విధాలు అండగా ఉంటుందని ఎస్పీ భరోసా కల్పించారు. ట్రైనీ ఐపీఎస్ అంకిత సురాన, డిపిఓ క్లర్క్ అశ్విని లత పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-దర్శి: డీఎస్సీని వెంటనే విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్నా 25 వేల టీచర్ పోస్టుల్ని భర్తీ చేయాలని కోరుతూ దర్శిలోని తహశీల్దార్ శ్రావణ్ కుమార్‌కి డివైఎఫ్ఐ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రాష్ట్రంలో ఖాళీ అయ్యే ఉద్యోగాలతో కలిపి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నాలుగేళ్లయినా ఒక్క డీఎస్సీ, గ్రూప్ 2 ట్రాన్స్కో సివిల్ ఏఈ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడు ఇస్తామరని ప్రశ్నించారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఈ నెల 3 నుంచి ఏప్రిల్ 18 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఒంగోలులోని క్విజ్ హై స్కూల్, పేర్నమిట్ట మరియు సెయింట్ జేవియర్ జూనియర్ కాలేజీల వద్ద ఉన్న పరీక్షా కేంద్రములను సందర్శించి, అక్కడ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియచేసినారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేసారు. ఎస్పీ వెంట ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్‌బి డిఎస్పీ బి మరియదాసు, ఒంగోలు డిఎస్పీ యు. నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

ముండ్లమూరు : పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మూడు కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 458 మంది హాజరైనారు. ఇద్దరూ గైర్హాజరైనారు. ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరోలు : పదో తరగతి పరీక్షల కేంద్రల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, అన్ని పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నట్లు గిద్దలూరు సీఐ యండి ఫిరోజ్ ఏఎస్సై గోపాల్ కృష్ణ అన్నారు. ఫోటో 03 ఎంఆర్‌కె 08 :

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం పట్టణంలో పది పరీక్షలు సోమవారం పగడ్బందీగా నిర్వహించారు. పట్టణంలోని 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1617 హాజరయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ శశికుమార్, రూరల్ ఎస్ఐ సుమన్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు.

పీసీపల్లి : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం మూడు సెంటర్లలో పరీక్ష జరగగా పీసీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లు విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్ తెలియజేశారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ డి రామిరెడ్డి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఏఎస్పి అశోక్ బాబు బందోబస్తు నిర్వహిస్తున్న స్థానిక ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

కొనకనమిట్ల : మండలంలోని పెద్దరికట్ల గొట్లగట్ట వెలుగొండ గురుకుల కళాశాల మర్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఈవో ఎస్‌కే డాంగే షరీఫ్ తెలిపారు. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలకు 556 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ పేర్కొన్నారు.

తాళ్లూరు : మండలంలో 7 కేంద్రాల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం మీద ఏడు కేంద్రాలలో 869 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 860 మంది హాజరైనట్లు, 9 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. ప్రకాశం జిల్లా డిప్యూటీ డిఈవో రోజా రాణి తూర్పు గంగవరం గ్రామంలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. స్థానిక ఎస్సై బి ప్రేమ కుమార్ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలను ఏర్పాటు చేశారు.

పెద్దదోర్నాల : పదో తరగతి పరీక్షల కేంద్రల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తమ విధులు నిర్వహిస్తున్నారని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యటిస్తున్నట్లు దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. దోర్నాల మండల కేంద్రం నందు మొత్తం 4 సెంటర్లలో 638మంది విద్యార్థులు గాను 635మంది విద్యార్థులు హాజరయ్యారు.

వెలిగండ్ల : విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకుని తెలుగు పరీక్షను రాసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రెండు ఏ సెంటర్లు 141 బి సెంటర్ నందు 141 మూడో కేంద్రమైన కస్తూరిబా పాఠశాల నందు 95 మంది విద్యార్థులు పరీక్ష రాశారని ఎంఈఓ రాజు ప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఎస్ఐ మహేష్ కుమార్ ఏర్పాటు చేశారు.

నాగులుప్పలపాడు : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆక్సఫర్డ్ స్కూల్, అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల బాలికల పాఠశాల, బ్రాహ్మణ నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఐదు పరీక్షా కేంద్రాల్లో 728 మంది విద్యార్థులకు గాను 724 మంది పరీక్షలకు హాజరుకాగా నలుగురు గైర్హాజరైనట్లు ఎంఈఓ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఈ నెల 6,8,10,13,15 తేదీలలో మిగిలిన పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.

హనుమంతునిపాడు : మండలంలో పదోవతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 2 సెంటర్లలో పరీక్ష జరగగా హెచ్ఎంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మహమ్మదాపురం జడ్పీ హైస్కూల్ నందు జరిగే పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు గాను 306మంది హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి గుర్రం పెద్దిరాజు తెలియజేశారు. అలానే పరీక్షలు అయిపోయేదాకా బందోబస్తుగా ఉండి ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు.

దర్శి : దర్శిలో 10 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏడు ఏర్పాటు చేశారు. డిస్టెన్స్ 10 ఇంటర్‌కు ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 10 పరీక్షకు ఏడు కేంద్రాల్లో 1390 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కే రఘురామయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశామని దర్శి డీఎస్పీ కే నారాయణరెడ్డి స్వామిరెడ్డి పర్యవేక్షణలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి :- దర్శిలో 10 పరీక్ష కేంద్రాల వద్ద డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి పర్యవేక్షించారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మీ పిల్లలను పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయం కంటే ముందు తీసుకురావాలని చెప్పారు. డీఎస్పీ వెంట సీఐ రామకోటయ్య ఎస్సై రామకృష్ణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మా పయనం మీ వెంటే... దారపనేనికి భరోసా

విశాలాంధ్ర-పామూరు : రాజకీయాలలో సుదీర్ఘ కాలంగా మాకు వెన్నంటి ఉంటూ శ్రేయోభిలాషిగా మా అభివృద్ధిలో సహాయ సహకారాలు అందిస్తున్న మీకు మా రాజకీయ ప్రయాణం మీతోనే కొన సాగిస్తామని తిరిగళ్ల దిన్నే గ్రామానికి చెందిన మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, తూర్పు కోడిగుడ్లపాడు ఎంపీటీసీ బొట్ల నాగార్జున, బొట్ల కోటేశ్వరరావు, బొట్ల నాగేశ్వరరావు, దాసరి నారాయణ, యెకల బాలు, మల్లె బోయిన బాబు, గురుబ్రహ్మం, శివ, బాబు, శంకర్, ఓంకార్, నుచుపాద ఫిషర్మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహ మతుల్లా, తదితరులు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌కు భరోసా ఇచ్చారు. మీరు చూపిన బాటలోనే పయనిస్తామని మీరు ఏ అభ్యర్థిని బలపరిచిన గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ మీరు నాపై ఉంచుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయనని భవిష్యత్తులో మీకు ఎటువంటి సహాయ సహకారాలు అందిస్తానని దారపనేని తెలిపారు. ఇంకా నా శ్రేయోభిలాషులతో చర్చించి మన మం దరము రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మనం ఎన్నుకున్న అభ్యర్థిని విజయ దుందుభి మోగించే విధంగా కృషి చేద్దామని దారపనేని పేర్కొన్నారు.

రైతులకు ట్రాక్టర్లు పనిముట్ల పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు: మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో డాక్టర్ వైయస్సార్ యంత్ర సేవా కేంద్రం పథకం ద్వారామొదటి విడత ట్రాక్టర్లు, ఇతర పనిముట్లను రాయితీతో అర్హత కలిగిన లబ్ధిదారులకు అందజే యడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల మూడో తేదీన అనగా సోమవారంరెండో విడత డాక్టర్ వైయస్సార్ యంత్ర సేవా కేంద్రం పథకం ద్వారా మండలంలోని కేత గుడిపి, పోతులపాడు, నాగేళ్ల ముడుపు గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో రైతు మిత్ర గ్రూపులకు రాయితీపై ట్రాక్టర్ల ను, పనిముట్లను సుమారు ఒక్కొక్క గ్రూపుకు 14, 90, 472 రూ. విలువ చేసే పనిముట్లను ఎంపీపీ ఎస్ భూలక్ష్మి, పోతలపాడు గ్రామ సర్పంచ్ గాయం శ్రీనివాస రెడ్డి ఏడిఏ సిహెచ్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌లు అందజేయడం జరిగింది. కేత గుడిపి కేదారేశ్వర నాద స్వామి రైతు మిత్ర గ్రూపు, శ్రీనివాస రైతు మిత్ర గ్రూపులు సబ్సిడీ పోను, పిడిసిసి బ్యాంకులోన్ ద్వారా పనిముట్లు పొందడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచులు దూదేకుల పెద్ద మస్తాన్, గాయం శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పట్టాతో వస్తే పరిశీలిస్తా

విశాలాంధ్ర-అర్ధవీడు : అన్యాక్రాంతమైన అస్సైన్డ్ భూమి లబ్ధిదారులు అసలు పట్టాతో వస్తే పరిశీలిస్తానని స్థానిక తహశీల్దార్ కె రవిబాబు అన్నారు. మండలంలోని పాపినేని పల్లె ఇలాకాలో వందల ఎకరాల అస్సైన్డ్, ప్రభుత్వ భూమి అన్యాక్రాంత మైంది. రెవెన్యూ రికార్డులు తారుమారు అయ్యాయి. కొంత భూమి కోర్టు వివాదాల్లో వుంది. అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. కొన్నేళ్ల అస్తవ్యస్త భూ పరిపాలనకు అర్ధవీడు మండలం తార్కాణంగా వుంది. ఈ దుష్పరిణామం కొత్తగా వస్తున్న, వచ్చిన రెవెన్యూ అధికారులకే గాక పోలీసులకూ తలనొప్పిగా మారింది. పరిష్కారం పద్మవ్యూహం ఛేదించేంత జటిలమైంది. తాజాగా ఈ రెండు శాఖలకు పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ రూపంలో చిక్కొచ్చి పడింది. అంకభూపాలెంలో సుమారు 40 ఎకరాల భూ వివాదం కోర్టు మెట్లు ఎక్కింది. కొంత భూమిలో కి ఇంజక్షన్ ఆర్డర్ గల వారికి ప్రవేశం దక్కింది. అందులో వెంటనే బత్తాయి మొక్కలు నాటేసారు. ఈ వృత్తాంతం పై సోషల్ మీడియాలో ట్రోల్స్ పెరిగాయి. అస్సైన్డ్ భూమిలోకి ఇతరులను ఎలా రానిస్తారంటూ తప్పుల తడికగా వున్నా ఇంజక్షన్ ఆర్డర్ ఎలా అమలు చేస్తారంటూ ప్రశ్నల దాడి పెరిగింది. భూమితో ఎలాంటి సంబంధం లేని వారికి పంట పొలాలను దున్నే అధికారం ఎక్కడిది అంటూ నిలదీతల పర్వం పెరిగింది.

అసలు దీకే పట్టాలతో వస్తే పరిశీలిస్తా ... తహశీల్దార్ :- ఎస్సై విన్నపం మేరకు పరిశీలనకు వెళ్ళాను. రైతుల వద్ద వున్నా పట్టాలను చూపాలని కోరాను. తన వద్ద ఎలాంటి పట్టా లేదని సాగులో ఉన్న ఒక రైతు చెప్పారు. మిగతా వారు కూడా చూపలేదు. ఇప్పటికైనా హక్కుదారులు అసలు పట్టాలతో వస్తే తప్పకుండా పరిశీలిస్తా. అవసరమైతే న్యాయ సలహా తీసుకుని పరిష్కారం చూపుతా.

కోర్ట్ ఆర్డర్ అమలు చేయడం కర్తవ్యం - ఎస్సై :- నేనూ రైతు బిడ్డనే. కష్టాలు ఎరిగిన వాన్నే. వృత్తి వేరు. కర్తవ్యం వేరు. కోర్టు ఆర్డర్ అమలు చేయడం చట్ట బద్ధంగా నా కర్తవ్యం. ఇందులో భేషజాలు లేవు. ఆర్డర్లో తప్పులు వున్నాయనే విమర్శలపై స్పందించలేను.

తాటి చెట్టుకు ఢీకొని ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

విశాలాంధ్ర-కొనకనమిట్ల: కారు అదుపుతప్పి తాడి చెట్టుకు ఢీకొని ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన సోమ వారం మండలంలోని గొట్లగట్టు సమీపంలో నంద్యాల ఒంగోలు రహదారిపై చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒంగోలుకు చెందిన మెడికల్ రిప్రజెంటివ్వలుగా పనిచేస్తున్న తక్కెళ్ళపా టిశ్రీనివాసులు 50 బెజవాడ వెంకటేశ్వర్లు 53 ఎస్ కే యూసఫ్ 38లు గిద్దలూరు వెళ్లి వారి పనులు ముగించు కొని తిరిగి ఒంగోలు వస్తు గొట్లగట్టు సమీపంలో వచ్చేసరికి కారు అదుపుతప్పి తాటి చెట్టుకు ఢీకొంది ఈ ప్రమాదంలో కార్లో ఉన్న తక్కెలపాటి శ్రీనివాసులు బెజవాడ వెంకటేశ్వర్లు ఎస్ కే యూసఫ్‌లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు సమా చారం తెలుసుకున్న పొదిలి సీఐ రాఘ వేంద్ర ఆధ్వర్య ంలో ఎస్ఐ కే దీపిక సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచదామా నిమిత్తం మృతదేహాలను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో డయల్ యువర్ కలెక్టర్ స్పందన కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్జీలను నిర్దిష్ట గడువులోపు సహేతుకంగా పరిష్కరించాలని ఆయన అన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించే విధంగా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు సహేతుకంగా పరిష్కరించాలని ఆయన అన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించే విధంగా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు.

కోలాహలంగా ప్రభల తరలింపు

విశాలాంధ్ర-చీమకుర్తి : రామతీర్థం గంగమ్మ తిరుణాళ్ళ సందర్భంగా మండలంలోని చీమకుర్తి మరియు ఆర్‌ఎల్ పురానికి వైఎస్‌ఆర్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభలను సోమవారం నాడు భారీ ఊరేగింపుతో రామతీర్థంకు తరలించారు. చీమకుర్తిలోని బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి కళ్యాణ మండపం వద్ద జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కొబ్బరి కాయను కొట్టి ప్రభను తరలి ంపును ప్రారంభించారు. సుమారు 110 అడుగుల పొడవున్న ప్రభ ను భారీ క్రేన్లతో సహాయంతో ట్రాలీ పై ఎక్కించి ఊరేగింపుగా బయలు దేరారు. దారి పొడవున తప్పట చప్పుళ్ళు డప్పు వాయిద్యాల మధ్య బూచేపల్లి అభిమానుల బైక్ ర్యాలీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుర్రాలపై నాయకుల ఊరేగింపుతో చీమకుర్తి లోని ప్రధాన రహదారి కిక్కిర్సి పోయింది. బూచే పల్లి శివప్రసాద్‌రెడ్డి గుర్రం పై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైసిపి కార్యకర్తలు కేరింతల మధ్య రామతీర్థానికి తరలి వెళ్లారు. కంభంపాడు గ్రామంలోని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి ఛైర్మన్ మారం వెంకారెడ్డి కొబ్బరి కాయను కొట్టి ప్రారంభించారు. మారం వెంకారెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. మల్లినేని వెంకటేశ్వర్లు మల్లినేని శ్రీనివాసరావు కంభం పాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహి ళలు, మారం యూత్ సభ్యులు చీమకుర్తి మండల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామతీర్థం తరలివెళ్లారు.

అన్నపూర్ణమ్మను పరామర్శించిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగూడూరుకు చెందిన బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ఎగ్జిబిటీవ్ మెంబర్ కొల్లూరి రవికిరణ్ శర్మ మాతృ మూర్తి అన్నపూర్ణమ్మకు ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలలో గుండె హార్ట్ ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి సోమవారం కిమ్స్ వైద్యశాలకు వెళ్లి అన్నపూర్ణమ్మను పరామ ర్శించారు. రవి కిరణ్‌శర్మను తల్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని దోర్నాల అటవీ రేంజ్ అధికారి విశ్వేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సోమవారం స్థానిక గణపతి చెక్‌పోస్ట్ శ్రైలం వెళ్లే యాత్రికులకు మరియు దోర్నాల పరిసర ప్రాంత ప్రజలకు అటవీ శాఖ అనుమతితో ఉద్యానవన మును ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. బొమ్మలాపురం ఉపాధ్యాయుడు సజీవరావు, మౌలాలి, సోమ శేఖర్, అది విశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అరటి పండ్లు, పెరుగు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు మధ్యాహ్న భోజన సమయంలో అరటి పండ్లు పెరుగు పంపిణీ చేస్తామని మాజీ సర్పంచ్ సుంకర ఇందిరా బ్రహ్మానందరెడ్డి తనయుడు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం విద్యార్థులకు అరటి పండ్లు పెరుగును గ్రామ సర్పంచి గోపన బోయిన శ్రీనివాసరావు పంపిణీ చేశారు. మైలా బ్రహ్మం, మొలతోటి రామారావు, చొప్పరపు శీను పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పామూరు : మండల తహసిల్దారిగా జ్వాలా నరసింహారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమస్యల పరిష్కారమునకు కృషి చేస్తానన్నారు. సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తానని ఆయన తెలిపారు.

పోషణ పక్వాడ్ కార్యక్రమం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం తురిమెళ్ల అంగన్వాడీ సెంటర్‌లో సూపర్ వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ సుభద్ర పాల్గొని మాట్లాడుతూ చిరు ధాన్యాల గురించి, వాటిలో వుండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్.పర్వీన్ భాను, ఏవి. క్రిష్ణమ్మ, ఏఎన్ఎం బి అరుణ, సూపర్ వైజర్ వై సత్యప్రకాశ్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు బి.గీత కల్పనాదేవి, జి.వెంకటలక్ష్మి, ఎల్.కామేస్వరి, జె. సుశిలాదేవి, కె. ధనలక్ష్మి, సీ.సూసీలమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బలక్షమ్మకు నివాళులర్పించిన డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమెర్ల గ్రామ టీడీపీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు మాతృమూర్తి సుబ్బలక్షమ్మ ఇటీవల గుండె పోటు తో మృతి చెందారు. సోమవారం ఆమె దశదిన కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని సుబ్బలక్షమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారిలో ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, దేవరపు మాల్యాద్రి, ఎనుమల మురళి, ఎనుమల నరసింహులు, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, తిరివీధి చంద్ర ఉన్నారు.

తిరునాల సందర్భంగా అన్నదానం కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని చింతలపల్లె పంచాయతీలోని వర్ధనపల్లి గ్రామంలో శ్రీ పట్టాభి రామ స్వామి తిరునాల సందర్భంగా వర్ధన పల్లె గ్రామంలో సారె వెంకట నాయుడు, సారె జనార్ధన్ నాయుడు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండలం సారె వెంకట నాయుడు, వర్ధనపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పత్తిలో అంతర్ సేద్యంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు: పత్తి పంటలో అంతర సేద్యంతో ఆరోగ్యకరమైన పంటతో అధిక దిగుబడిన సాధించ వచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని శివరాంపురం గ్రామంలో క్షేత్ర పర్యటన సంద ర్భంగా సోమవారం ఆయన పత్తి పంటలో అంతర్ సేద్యం చేస్తున్న రైతులకు తగిన సూచనలు సలహా ఇచ్చారు. పత్తి పంటలో సాధారణంగా 40, 60, 80 రోజులలో అంతర్ సేద్యం చేయడం లాభదాయకమని ఆయన తెలిపారు. మొక్కలు మొలకెత్తె దశ, ఎదుగుదల దశ, పూత దశ, కాయ దశల నందు అంతర్ సేద్యం చేయడం చాలా లాభదాయకమని ఆయన తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సీతారాముని తోట నివాసి యన మల రమేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం స్థానిక టీడీపీ నాయ కుల ద్వారా తెలుసుకొన్న కనిగిరి మాజీ శాసనసభ్యులు, టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం మండల టీడీపీ నాయకులతో కలిసి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మోంబోయిన గంగరాజు యాదవ్, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, మోబినా మౌలాలి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు ప్రతి ఒక్కరికి అందించి వాటిని వేగవంతం చేయాలని మండల ఎంపీపీ గాయం సావిత్రి తెలిపారు. స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం హాల్ నందు శనివారం వెల్ఫేర్ డిజిటల్, సచివాలయ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ హరి నారాయణ, శోభ, మధు మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.